జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 2 జూన్ 2025
www.prajajyothinews.com



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ లో ప్రథమ స్థానం సాధించిన ఆకాంక్ష విద్యార్థి




హాలియా,జూన్1(ప్రజా జ్యోతి): హైదరాబాదులోని జింఖానా మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో హాలియా పట్టణంలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాల విద్యార్థి ఆర్. పవన్ కుమార్ పాల్గొని ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ మోదాల రవీందర్ తెలిపారు. ఆదివారం జింఖానా మైదానంలో జరిగిన 11వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ 300 మీటర్ల పోటీలలో 33 జిల్లాలు పాల్గొనగా ఉత్తమ ప్రతిభ కనబరిచి పవన్ కుమార్ ప్రథమ స్థానం సాధించడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం




# పాలకులు మారినా... అభివృద్ధి జాడలేదు...!

### హామీలను అమలు చేసి కాంగ్రెస్ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి
### - మాజీ ఎమ్మెల్యే జూలకంటి

మిర్యాలగూడ, జూన్ 01, (ప్రజాజ్యోతి ): పాలకులు మారినా విధానాలు మారటం లేదని, నేటికి రాష్ట్రంలో అభివృద్ధి జరగటం లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకర్ల సమావేశంలోమాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పట్ల వివక్ష చూపుతుందని, ప్రభుత్వంలో ప్రతిపక్ష పార్టీలు ఉన్న రాష్ట్రాలకు నిధుల కేటాయింపుల సహకారం అందించడం లేదని ఆరోపించారు. విభజన హామీలు కూడా అమలు కావడంలేదన్నారు గత ప్రభుత్వం అవలంబించిన విధానాలే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుంద న్నారు. దీని వలన రాష్ట్రం లో

## శ్రీ శ్రీ శివరామ క్షేత్ర ఆలయంలో ప్రత్యేక పూజలు

### - ఘనంగా పుట్టినరోజు వేడుకలు
### - మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా



మునుగోడు: జూన్. 01. (ప్రజా జ్యోతి )న్యూస్.. మునుగోడు పట్టణంలోని శివరామ ఆలయంలో శివయ్యకు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన గౌరవ శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అనంతరం అధికారిక క్యాంపు కార్యాలయంలో జన్మదినం సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనం చేసి అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు రక్తదాన కార్యక్రమం నిర్వహించారు అధిక సంఖ్యలో కార్యకర్తలు రక్తదానం చేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నారగోని రవి స్వరూప రాణి, మండల్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, డిసిసి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ యువజన నాయకులు జితేందర్ రెడ్డి, మేకల ప్రమోద్ రెడ్డి,ఎండి అన్వర్, మాజీసర్పంచ్ మిర్యాల వెంకన్న, పట్టణ అధ్యక్షులు ఆరెళ్ళ సైదులు, జంగిలి నాగరాజు, మాజీ కర్నాటిస్వామి,

## పొగాకు వాడకం ప్రాణాంతకం



నడిగూడెం ,జూన్ 1, ప్రజా జ్యోతి: ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నడిగూడెం మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలకు పొగాకు వాడకం,దాని దుష్ప్రభావాలు గురించి డాక్టర్ హరినాథ్ గారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొగాకు వాడకం అనేక రకాలుగా జరుగుతుంది, సిగరెట్,బీడీ, చుట్ట, హుక్కా లాంటి పీల్చేవాటి తో పాటు, జరదా, ఖైనీ లాంటి నోటితో నమిలేవి,నష్యం లాంటి ముక్కు తో పీల్చేవి చాలా రకాలుగా వాడకం జరుగుతుంది.నిజానికి పొగాకు వాడకం వలన జరిగే నష్టాలను తెలుసుకుంటే నిజంగా భయమేస్తుంది. పొగాకు వాడకం గురించి పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ చాలా ముఖ్యమని తెలిపారు.పొగాకు అనేక హానికరమైన రసాయనాలను కలిగి ఉంటుంది, ఇవన్నీ ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తాయి. దీనిలో బెంజీన్, ఆర్సెనిక్, ఫార్మాల్డిహైడ్ వంటి పురుగు కారకాలు ఉన్నాయి, ఇవి క్యాన్సర్‌కు కారణమవుతాయి.

## ఘనంగా ఎమ్మెల్యేలు వేముల, రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు




చిట్యాల జూన్ 01 (ప్రజాజ్యోతి) చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పాల్గొని కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇరువురు ఎమ్మెల్యేల జన్మదిన వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందని ఇద్దరు ఎమ్మెల్యేలు తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేశారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఈ ప్రభుత్వంలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి మంత్రివర్గ విస్తరణలో అవకాశం ఇవ్వాలని కోరారు. అలాగే నకిరేకల్ ఎమ్మెల్యే కి ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ లు పందిరి శ్రీనివాస్,

# పాలకులు మారినా...
# అభివృద్ధి జాడలేదు...!

## హామీలను అమలు చేసి కాంగ్రెస్ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి
### - మాజీ ఎమ్మెల్యే జూలకంటి




**మిర్యాలగూడ, జూన్ 01,( ప్రజాజ్యోతి ):** పాలకులు మారినా విధానాలు మారటం లేదని, నేటికి రాష్ట్రంలో అభివృద్ధి జరగటం లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకర్ల సమావేశంలోమాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పట్ల వివక్ష చూపుతుందని, ప్రభుత్వంలో ప్రతిపక్ష పార్టీలు ఉన్న రాష్ట్రాలకు నిధుల కేటాయింపుల సహకారం అందించడం లేదని ఆరోపించారు. విభజన హామీలు కూడా అమలు కావడంలేదన్నారు గత ప్రభుత్వం అవలంబించిన విధానాలే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. దీని వలన రాష్ట్రం లో పేద ప్రజలకు అభివృద్ధి, సంక్షేమంఅందటంలేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. గత ప్రభుత్వం,ఈ ప్రభుత్వం ఇప్పటివరకు పేదలకు ఇందిరమ్మ ఇల్లు పంపిణీ చేయలేదన్నారు. మహిళలకు ఇచ్చే మహాలక్ష్మి పథకం, పెంచుతామన్న ఆసరా పెన్షన్ ఇవ్వాలని, రైతు భరోసా ఇవ్వాలని, నిరుద్యోగ భృతి అమలు చేసి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్య, వైద్యరంగాలను నిర్వీర్యం చేస్తున్నదని, ప్రవైటీకరణ ప్రోత్సహిస్తున్నదన్నారు. అతిపెద్ద వ్యాపార రంగంగా విద్యా, వైద్య రంగాలను మార్చారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో గ్రామపంచాయతీలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని తక్షణమే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో కోటి 20 లక్షల మంది అసంఘటితరంగ కార్మికులు ఉన్నారని వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ ప్రభుత్వం ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని లిఫ్టుఇరిగేషన్ ల నిర్వహణ,బాధ్యత చేపట్టడం లేదన్నారు. కట్టిన ప్రాజెక్టులు కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తుందని దాని ఫలితంగా ప్రజల తీవ్ర అసంతృప్తిలో ఉన్నారన్నారు. పేద ప్రజల అభివృద్ధి జరిగినప్పుడే రాష్ట్రం అభివృద్ధిసాధ్యమవుత ందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, సీనియర్ నాయకులు పారేపల్లి సత్యనారాయణ రావు, లింగయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నెలలు గడుస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందని జీతాలు
### - ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని వెంటనే జీతాలు ఇప్పించాలి
### - బిసి నాయకుడు లింగంగౌడ్



**మిర్యాలగూడ, జూన్ 01,( ప్రజాజ్యోతి ):** నెలలు గడుస్తున్న వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ బేసిక్ లో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు సకాలంలో జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకొని జీతాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తు ల్లో మెజార్టీగా బడుగు బలహీన వర్గాల ప్రజలే ఉంటారని ఎస్సీ,ఎస్టీ,బీసీ హాస్టల్ లలో,గురుకులా ల్లో పనిచేస్తున్న వర్కర్లకు కొన్ని నెలలుగా జీతాలు రాకపోతే ఎన్ని ఇబ్బందులు పడతారో ఒకసారి రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకోవాలని అన్నారు.గొడ్డు చాకిరీ చేయించుకుంటు సమయానికి జీతాలు ఇవ్వకపోవడం సరి కాదన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సకాలంలో జీతాలు ఇచ్చి ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఆదుకోవాలన్నారు.

## ఘనంగా ఉజ్వల జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
### - 15 ఏళ్ల తర్వాత కలుసుకొని జ్ఞాపకాలు పంచుకున్న స్నేహితులు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 01(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఉజ్వల జూనియర్ కళాశాలలో 2008-10 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ చదివిన అన్ని గ్రూపుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని సాయిబాలాజీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. 15 ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఒకచోట చేరి వారి జ్ఞాపకాలను పంచుకున్నారు.నేటి తమ స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకుని ఆనందంగా గడిపారు.ఎన్నో సంవత్సరాల తర్వాత తామందరం ఒకచోట కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం తమకు విద్యాబుద్దులు నేర్పి నేడు సమాజంలో ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దిన అధ్యాపకులనుఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి విద్యార్థులంతా వివిధ రంగాలలో ఉన్నత స్థితిలో ఉండటం పట్ల



ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి దత్త ఆశ్రమంలో నూతన రథ ఆవిష్కరణ వేడుకలు





**మిర్యాలగూడ, జూన్ 01,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన శ్రీ షిరిడి సాయినాధుని నూతన రథం ఆవిష్కరణ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు పీసపాటి లక్ష్మీ గణపతి శాస్త్రి ఆధ్వర్యంలో నూతన రథ పూజ శాస్త్రోక్తంగానిర్వహించారు. భక్తులంతా కలిసి నూతన రథాన్ని ఆలయంలోని గోశాల చుట్టూ ప్రదక్షణలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్ ,ప్రధాన కార్యదర్శి నరేందర్,కోశాధికారి మట్టయ్య, సోమన్న, జగన్నాధరావు, జానకి రాముడు, శ్రీనివాస బాబు, రవి,విక్రం, వాసు, అంజిబాబు, పద్మ, అరుణ సీత, శారద, కళ్యాణి, భవాని, రమాదేవి సుకన్య తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. పట్టణ పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి కనుల పండుగగా రథోత్సవంలో పాల్గొన్నారు.

## దేవుడిని కుల, మతాలకు పరిమితం చేయడం విచారకరం
### - సర్వేశ్వరపురంలో త్రైత సిద్ధాంత గ్రంథాల ఇంటింటి ప్రచారం



**కోదాడ రూరల్ జూన్ 01 (ప్రజా జ్యోతి )** ఎక్కువ మంది తమ స్వార్థం కోసం దేవుడిని కుల, మతాలకు పరిమితం చేస్తూ ప్రజలకు బోధనలు చేయడం అత్యంత విచారకరం అని ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ సభ్యులు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని కాపుగల్లు గ్రామ శివారు సర్వేశ్వరపురంలో త్రైత సిద్ధాంత గ్రంథాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. దేవుడు కుల, మతాలకు అతీతుడు అన్నారు. కలియుగంలో మతాలు ఏర్పడ్డాయని, లక్షల సంవత్సరాల క్రితమే భారతదేశంలోని ప్రజలు దేవుని జ్ఞానం తెలుసుకొని అర్థవంతంగా జీవించారన్నారు. కాలక్రమంలో ధర్మాల స్థానంలో అధర్మాలు వచ్చిచేరాయన్నారు. నేడు చాలా మంది తమ మతమే గొప్ప అని, తమ దేవుడే గొప్ప అని భావిస్తూ ఇతర మతాల వారి పట్ల ద్వేష భావాన్ని కలిగి ఉండడం దురదృష్టకరం అన్నారు. దేవుని జ్ఞానం ప్రజలకు తెలియాలనే సదుద్దేశ్యంతో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు త్రైత సిద్ధాంతం ఆధారంగా భగవద్గీత, బైబిల్, ఖురాన్ గ్రంథాలకు వివరణ వ్రాయడంతో పాటు 100కి పైగా గ్రంథాలు రచించాడన్నారు. త్రైత సిద్ధాంత గ్రంథాలు సత్యసమేతంగా దేవుని జ్ఞానాన్ని మనిషికి పరిచయం చేస్తాయన్నారు. ఇంటింటి ప్రచారంలో ముత్తవరపు శైలజ, చందన, వంగాల మహేష్, విజయ, జాస్తి శివరామకృష్ణ పాల్గొన్నారు.



# రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**తుర్కపల్లి మండలం జూన్ 1 (ప్రజా జ్యోతి )** జూన్ 3 నుండి 20వ తేదీ వరకు కొత్త భూభారతి చట్టం ప్రకారం ప్రతి రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ దేశ్య నాయక్ తెలిపారు. ఈనెల 3న నాగాయపల్లి, గోపాలపురం, 4న కొండాపురం, శ్రీనివాసపురం, 5న వాసాలమర్రి, తిరుమలాపురం, 9న మాదాపురం, చిన్నలక్ష్మాపురం, 10న తుర్కపల్లి, మల్కాపూర్, 11న కోమటికుంట, వెంకటాపూర్, దత్తాయిపల్లి ,12న ఇబ్రహీంపురం, కోనాపురం, 13న వేల్పు పల్లి, ధర్మారం ,16న రుస్తాపురం, 17న గంధ మల్ల, 18న వీరారెడ్డి పల్లి, 19న ములకలపల్లి ,20 న పల్లె పహాడ్ గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల రైతులు గత కొన్ని సంవత్సరాల నుండి పరిష్కారం కానీ భూ సమస్యలు ఏమైనా ఉంటే ఈ సదస్సులో పరిష్కరించుకోవడానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 22 ఏళ్ల తర్వాత కలుసుకొని జ్ఞాపకాలు పంచుకున్న స్నేహితులు



**గరిడేపల్లి,జూన్ 01(ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం గడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. 22 ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఒకచోట చేరి వారి జ్ఞాపకాలను పంచుకున్నారు. నేటి తమ స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకుని ఆనందంగా గడిపారు. ఎన్నో సంవత్సరాల తర్వాత తామందరం ఒకచోట కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం తమకు విద్యాబుద్దులు నేర్పి నేడు సమాజంలో ఉన్నత ంగా ఎదిగేలా తీర్చిదిద్దిన అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి విద్యార్థులంతా వివిధ రంగాలలో ఉన్నత స్థితిలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాటి అధ్యాపకులు,రాకేష్, ఉపేందర్,జి. విజయ్,రమాదేవి, ఉమ,ఇతర విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్ లో ప్రథమ స్థానం సాధించిన ఆకాంక్ష విద్యార్థి




**హాలియా,జూన్1(ప్రజా జ్యోతి) :** హైదరాబాదులోని జింఖానా మైదా నంలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో హాలియా పట్టణంలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాల విద్యార్థి ఆర్. పవన్ కుమార్ పాల్గొని ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ మోదాల రవీందర్ తెలిపారు. ఆ దివారం జింఖానా మైదానంలో జరిగిన 11వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ 300 మీటర్ల పోటీలలో 33 జిల్లాలు పాల్గొనగా ఉత్త మ ప్రతిభ కనబరిచి పవన్ కుమార్ ప్రథమ స్థానం సాధించడం పట్ల పాఠ శాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, పీఈటి ఆవుల చంద్రశేఖర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి...!

**మిర్యాలగూడ, జూన్ 01,( ప్రజాజ్యోతి ):** సేవా దృక్పథంతో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ కోరారు. ప్రతినెల మొదటి తారీకు న మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంతాలలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరం కార్యక్రమం లో భాగంగా జూన్ నెల మొదటి తారీకు రోజు మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్, జనయేత్రి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని తమ ఫౌండేషన్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్,కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకుని వైద్యుల సలహాలతో మంచి మందులు వాడుతూ జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని కోరారు . మిర్యాలగూడ పట్టణంలోని ప్రముఖ వైద్యులుజాడీ రాజు, బాలాజీ , తులసిరామ్, మోయిస్,మెడికల్ ఆఫీసర్ విజేందర్,రఫీ,నాగు నాయక్, డాక్టర్ వికాస్ లు మాట్లాడుతూ ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలలో పాల్గొని తమకున్న జబ్బులు తెలుసుకొని వాటికి సంబంధించిన ఉచిత సలహాలు సూచనలు తీసుకొని కొద్దిపాటి మందులతో జీవిత కాలాన్నిమెరుగుపరుచుకోవాలని తెలియజేశారు. ఫౌండేషన్



చేస్తున్న సేవలను గుర్తించి ఎంతోమంది సభ్యులుగా చేరి తమ సంస్థకి చేయూతనిస్తామని తెలియజేయడం జరిగిందని మునీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సుధాకర్,సత్యనారాయణ, నరేందర్ గౌడ్,చిన్న వెంకన్న, వడ్డే రాజు, ఆది రెడ్డి జానకి రామ్ రెడ్డి, రత్నం, ఇద్దయ్య, కోడి రెక్క మల్లయ్య, మట్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాల్ కార్యాలయం లో సమీక్షా సమావేశం

## - ముఖ్య అతిథిగా హాజరైన కమిషనర్ రామలింగం



**భువనగిరి,జూన్ 1 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా భువనగిరి పురపాలక సంఘ కార్యాలయం యందు అధికారులు మరియు సిబ్బందితో కమీషనర్ జి. రామలింగం,సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్, మాట్లాడుతూ,ఇట్టి 100 రోజుల ప్రణాళికలో భాగంగా మొత్తం,51 యాక్టివిటీస్ కలవని తేది. 02. 06. 2025 నుండి తేది,10. 09. 2025 వరకు సదరు ఆక్టివిటీస్ నిర్వహించబడతాయని అందులో భాగంగా ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ పరణమైన పనులు,పెద్ద మురికి కాలువలు,నాళాలు సోషల్ మీడియా క్యాంపెయిన్ తడి,పొడి చెత్తలపై ఇంటింటికి అవగాహన సమావేశాల,వాల్ పెయింటింగ్స్,పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ, దోమల నివారణ, పరిశుద్ధ కార్మికులకు హెల్త్ క్యాంప్స్, ర్యాలీలు నిర్వహించడం, స్వచ్ఛత కాంపిటీషన్స్, అవార్డులు, క్విజ్ కాంపిటీషన్స్, పెయింటింగ్స్, రంగోలి కాంపిటీషన్, ఆర్ట్ ఎగ్జిబిషన్స్,భువన్ సర్వే,ట్రేడ్ లైసెన్స్ గుర్తించుట, ఇంటి నల్ల కనెక్షన్లను ఆన్లైన్ చేయుట, మహిళా సంఘాల ప్రోడక్ట్ మేలా, స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్, వీధివిక్రయదారుల సంఘాలు ఏర్పాటు,చేయుట,మహిళా సంఘాల వారికి బ్యాంకు లింకేజీ ఇచ్చుట, స్ట్రీట్ వెండింగ్ జోన్లను సమీక్షించుట,కొత్త మహిళా సంఘాలు ఏర్పాటు చేయుట, ఓవర్ హెడ్ టాంక్స్ శుభ్రం చేయుట,లోతట్టు ప్రాంతాలు మరియు పోతోల్స్,పూడ్చుట, ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించడం,శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగిం చడం,మురికి కాలువమరియు నాళాలపై మెష్ ఏర్పాటు చేయుట, జంక్షన్స్ అభివృద్ధి చేయుట, అనిమల్ బర్త్ కంట్రోల్ బర్త్ పై క్యాంపె యిన్ నిర్వహించటం,ఇంకుడు గుంతల నిర్మాణం చేయుట, చిల్డ్రన్ పార్క్ అభివృద్ధి చేయుట,వన మహోత్సవం, నిర్వహించుట,ప్రొఫైలింగ్ ఆఫ్ వేస్ట్ పిక్కర్స్, క్లోరినేషన్ టెస్టు నిర్వహిం చడం మొదలగు పనులను పట్టణంలో అమలు చేయుటకు గాను,వాటి అధికారులకు మరియురిసోర్స్ పర్సన్లకు,కమిషనర్ దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఇట్టి వంద రోజులు ప్రణాళికలలో అధికారులు,సిబ్బంది అందుబాటులో ఉండి పూర్తిస్థాయిలో అమలు చేయాలని మరియు ప్రజా ప్రతినిధులు,పట్టణ ప్రజలు ప్రజలందరూ కూడా ఇందుకు సహకరించాలని పిలుపుని వ్వడం జరిగింది.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తుంగతుర్తి జూన్ 1 (ప్రజా జ్యోతి):** ఒకప్పటి బాల్య స్నేహితులంతా 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్నారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటు తీపి గుర్తులు.. మధుర జ్ఞాపకాలు... తమ చిన్ననాటి స్మృతులను తలుచుకుంటూ ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో ఆదివారం పద్మశాలి భవనంలో శ్రీ విద్యా భారతి పాఠశాలలో చదివిన 2000-20001 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఒక్కసారిగా స్నేహితులు కలుసుకోవడంతో కరచాలనలో కౌగిలింతలతో నెమరు వేసుకుంటూ మనస్ఫూర్తిగా నవ్వుకున్నారు. ఎన్నో భావోద్వేగాల మధ్య తమకు దొరికిన మధుర క్షణాలను ఆనందంగా గడిపారు. ఏదో తెలియని ఆనందం వింత అనుభూతుల మధ్య వారంతా కలిసి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. జీవిత పోరాటంలో పాఠశాల విడిచిన అనంతరం తాము ఈ ఉన్నత స్థితికి కారణం ఉపాధ్యాయులు బోధించిన బోధనలతో పాటు వారి సూచనలు పాటించడం వల్ల తాము ఈ స్థితికి చేరుకున్నామని తెలిపారు. 25 సంవత్సరాలు తర్వాత మిత్ర బృందం ఒక దగ్గరకు చేరుకొని తమ వయసు హోదాలను మరిచి ఆనాడు చేసిన చిలిపి పనులను నెమరేసుకుంటూ గురువుల దండనలను వారి ఆప్యాయతను గుర్తుచేసుకొని ఉత్సాహంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు పొందారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. తాము ఉన్నత స్థితికి ఎదుగుడానికి ఉపాధ్యాయులు అందించిన చదువు క్రమశిక్షణ అని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు



మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రేమ ఆప్యాయత క్రమశిక్షణ చదువు పట్ల శ్రద్ధ పట్టుదల ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ కృష్ణయ్య, ఉపాధ్యాయులు ఎండి నసీరుద్దీన్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు,తాళ్ల పెల్లి సోమన్న, పందిరి మల్లయ్య, కోట వెంకట గోపాల్, గుండగాని రాములు గౌడ్,సుదగాని మల్లేష్, ఆర్ శ్రీనివాస్ బుర్ర శ్రీనివాస్. సుదగాని మల్లేష్ పూర్వ విద్యార్థులు గాజుల నరేష్. బొంకూరి రమేష్, బింగి శ్రీకాంత్,ఉపేంద్ర చారి, పవన్ కుమార్,సైదులు, శ్రవణ్ కుమార్,గుండగాని సరిత,తుమ్మ రాధిక,రచ్చ ఉమా, ప్రేమలత,జలగం స్రవంతి,పంజాల రమేష్, రమేష్, బైరోజు రమేష్,అశ్విని, సురేష్,ఉమేష్,సంతోష్, లింగయ్య, పవన్, విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ దంత వైద్యశాల ప్రారంభం






**కోదాడ టౌన్ ,జూన్ 1 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్ రాజీవ్ చౌరస్తా లో ఏర్పాటుచేసిన విజయ్ దంత వైద్యశాలను ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక హంగులతో దంత వైద్యశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ దంత వైద్యశాలలో అడ్వాన్సుడ్ డిజిటల్ ఎక్సరే, రోటరీ రూట్ కెనాల్ ట్రీట్మెంట్, ఇంప్లాంట్ ట్రీట్మెంట్, దంతాలకు సంబంధించిన ప్రతి ఒక్క ట్రీట్మెంట్ పేదలకు అందుబాటు ధరలోనే అందిస్తున్నట్లు తెలిపారు. దంత వైద్యశాల ప్రారంభోత్సవం సందర్భంగా ఉచిత డెంటల్ చెక్ ప్ నిర్వహించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎర్రమల ప్రవీణ్ కుమార్, కుటుంబ సభ్యులు విజయకుమార్, నాగేంద్ర, నవీన్ కుమార్, మాజీ సర్పంచ్ లు యరమాల సుశీల బెంజిమెన్, ముంద్ర రంగారావు, అల్సగాని శరభయ్య, మేకల ప్రతాప్, మేకల వెంకట్రావు, ముంద్ర శివరామకృష్ణ, ఏ గురవయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శివరామ క్షేత్ర ఆలయంలో ప్రత్యేక పూజలు

### - ఘనంగా పుట్టినరోజు వేడుకలు

### - మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా





**మునుగోడు: జూన్. 01. (ప్రజా జ్యోతి )న్యూస్..** మునుగోడు పట్టణంలోని శివరామ ఆలయంలో శివయ్యకు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన గౌరవ శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అనంతరం అధికారిక క్యాంపు కార్యాలయంలో జన్మదినం సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనం చేసి అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు రక్తదాన కార్యక్రమం నిర్వహించారు అధిక సంఖ్యలో కార్యకర్తలు రక్తదానం చేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నారగోని రవి స్వరూప రాణి, మండల్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, డిసిసి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ యువజన నాయకులు జితేందర్ రెడ్డి, మేకల ప్రమోద్ రెడ్డి,ఎండి అన్వర్, మాజీసర్పంచ్ మిర్యాల వెంకన్న, పట్టణ అధ్యక్షులు ఆరెళ్ళ సైదులు, జంగిలి నాగరాజు, మాజీ కర్నాటిస్వామి, పందుల భాస్కర్, ప్రభాకర్, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు మండల అధికారులు పోలీస్ డిపార్ట్మెంట్ తదితరులు కలిసి కేకును కట్ చేశారు అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

# మునుగోడు అభివృద్ధికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కృషి

### చిమిర్యాల గ్రామంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

### రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

### రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

### మిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి





**సంస్థాన్ నారాయణపురం, జూన్ 01, (ప్రజాజ్యోతి) :** మునుగోడు అభివృద్ధికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు, చిమిరియాల గ్రామ మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామంలో ఆదివారం వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ను ప్రారంభించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు. అన్నదానం ఉంచారు. ఈ సందర్భంగా డోనూరు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం రాజగోపాల్ డి కృషి చేస్తున్నాడన్నారు. వేస విలో తాగునీటి సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు గ్రామాలలో నూతన బోర్లను వేసి మోటార్లు బిగించి నీటిని సరఫరా చేశాడు అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా నూతన రోడ్లను మంజూరు చేశాడని తెలిపారు. రానున్న మూడేళ్లలో మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

**సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో...**

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోనూ ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. కేక్ కట్ చేశారు. పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ, రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి

### - తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు



**మిర్యాలగూడ, జూన్ 01, ( ప్రజాజ్యోతి ):** రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ, మూడు సీజన్లకు సంబంధించిన రైతు భరోసా ఈ సీజన్లో వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల భాగంగా వ్యవసాయ పెట్టుబడులకు అవసరమైన రైతు భరోసా మూడు సీజన్ నుండి పెండింగ్లో ఉందని ఈ వాన కాలం సీజన్తో కలుపుకొని వెంటనే విడుదల చేయాలని కోరారు. రైతు భరోసా అందాక రైతులు ప్రైవేట్ వడ్డీవ్యాపారులను ఆశ్రయించి ఆర్థికంగా ఇబ్బందులుపడుతున్నారని గుర్తు చేశారు. రెండు లక్షల లోపు పెండింగ్లో ఉన్న 12 వేల కోట్ల రుణమాఫీకి నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. అందరికి రుణమాఫీ అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వాన కాలం సీజన్ లో నకిలీ విత్తనాలను, పురుగుల మందులను అరికట్టాలని డిమాండ్ చేశారు. భూసారాన్ని పెంచే జీలుగు ధర ను ప్రభుత్వం భారీగా పెంచిందని అలా కాకుండా జీలుగు, పెసర, అలసంద లను ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ అమలు చేయాలని, పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని కోరారు. స్వామినాథన్ కమిషన్ సూచనల ప్రకారం కనీసం మద్దతు ధర నిర్ణయించాలని, దాని అమలు కోసం గ్యారెంటీ చట్టాన్ని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పోలేపల్లి గోవింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి నాయకులు వస్కుల సూర్యం, ఉన్న వెంకటేశ్వర్లు, పర్వతం లింగయ్య, కృష్ణయ్య, రవి నాయక్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నాంపల్లి,జూన్, 01 (ప్రజా జ్యోతి):**మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 57వ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ముఖ్య నేతలు మాట్లాడారు. నాంపల్లి అభివృద్ధి ప్రదాత ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని, గర్జించే గలం గరీబోళ్ల బలం రాజన్న అన్నారు. మునుగోడు అభివృద్ధి రాజగోపాల్ రెడ్డి ద్వారానే సాధ్యమన్నారు. ఇలాంటి పుట్టిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని పలువురు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, రాష్ట్ర నాయకులు గజ్జల శివారెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ మాజీ ఉపాధ్యక్షులు కుంభం కృష్ణారెడ్డి, సీనియర్ మండల నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు,పట్టణ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ము బిక్షం, ఎస్కే చాంద్ పాషా, సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు , ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు వాడకం ప్రాణాంతకం

## పల్లె దవఖానా డాక్టర రినాథ్...



**నడిగూడెం ,జూన్ 1, ప్రజా జ్యోతి:** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నడిగూడెం మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలకు పొగాకు వాడకం,దాని దుష్ప్రభావాలు గురించి డాక్టర్ హరినాథ్ గారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొగాకు వాడకం అనేక రకాలుగా జరుగుతుంది, సిగరెట్,బీడీ, చుట్ట, హుక్కా లాంటి పీల్చేవాటి తో పాటు, జరదా, ఖైనీ లాంటి నోటితో నమిలేవి,నష్యం లాంటి ముక్కుతో పీల్చేవి చాలా రకాలుగా వాడకం జరుగుతుంది. నిజానికి పొగాకు వాడకం వలన జరిగే నష్టాలను తెలుసుకుంటే నిజంగా భయమేస్తుంది. పొగాకు వాడకం గురించి పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ చాలా ముఖ్యమని తెలిపారు. పొగాకు అనేక హానికరమైన రసాయనాలను కలిగి ఉంటుంది, ఇవన్నీ ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తాయి. దీనిలో బెంజీన్, ఆర్సెనిక్, ఫార్మాల్డిహైడ్ వంటి పురుగు కారకాలు ఉన్నాయి, ఇవి క్యాన్సర్‌కు కారణమవుతాయి. సీసం, నికెల్, క్రోమియం వంటి విషపూరిత లోహాలు ఆరోగ్య సమస్యలను పెంచుతాయి, అలాగే పోలోనియం-210, లీడ్-210 వంటి కిరణ ఉత్పత్తులు ఊపిరితిత్తుల గాయానికి దారితీస్తాయి. తంబాకు పొగలో కార్బన్ మోనాక్సైడ్, హైడ్రజన్ సైనైడ్, అమ్మోనియా వంటి విషపూరిత రసాయనాలు ఉంటాయి, ఇవి శరీరంలో ఆక్సిజన్ ప్రసరణను ప్రభావితం చేసి దెబ్బతీస్తాయి. 7,000కి పైగా రసాయనాలు పొగాకు పొగలో ఉంటాయి, వీటిలో 250 హానికరమైనవి కాగా, 69 క్యాన్సర్‌కు కారణమయ్యే రసాయనాలుగా గుర్తించబడ్డాయి. ఇవన్నీ గుండెజబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. పొగాకు వాడటం వలన తీవ్రమైన ఆరోగ్య, ఆర్థిక మరియు సామాజిక పరిణామాలను కలిగిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది మరణాలకు ఇది కారణం, ముఖ్యంగా ఫెఫరాల క్యాన్సర్, గుండెజబ్బులు, మరియు సి ఓ పి డి (క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్) వంటి రోగాలు ప్రధాన మరణ కారకాలు. తంబాకు స్ట్రోక్, డయాబెటీస్, మరియు రోగనిరోధక వ్యవస్థ బలహీనతకు కూడా దారితీస్తుంది. అలాగే రెండవస్థ పొగ (సెకండ్-హ్యాండ్ స్మోక్) మహా ప్రమాదకరంగా ఉండి, ధూమపానం చేయని వ్యక్తులకు కూడా గుండెజబ్బులు, ఊపిరితిత్తుల క్యాన్సర్ ముప్పును పెంచుతుంది. ఆరోగ్యపరమైన ప్రభావాలతో పాటు, పొగాకు వినియోగం ఆర్థిక నష్టాలకు కూడా కారణమవుతుంది. వైద్య ఖర్చులు మరియు ఉత్పాదకత తగ్గుదల వల్ల ప్రభుత్వాలు మరియు వ్యక్తులు బిలియన్ల రూపాయలు ఖర్చు చేస్తారు. అంతేకాకుండా,పొగాకు వ్యవసాయం మరియు ఉత్పత్తి పర్యావరణ నాశనానికి దారితీస్తుంది, దీని వల్ల అడవి తరిగిపోవడం మరియు నేల నాశనం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నడిగూడెం పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, సుజాత, రాధ, ఆశాలు శ్రీలక్ష్మి, సైదమ్మ, లక్ష్మి, సునీత మరియు ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు అలవాటు పడవద్దు

## -మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్



**మునగాల జూన్ 01 (ప్రజా జ్యోతి) :-** గ్రామీణ ప్రాంతాల యువత చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా భవిష్యత్‌పై దృష్టి సారించాలని ఆదివారం మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ మండల యువతకు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతాల యువత చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా భవిష్యత్‌పై దృష్టి పెట్టాలన్నారు. దేశ భవిష్యత్తుకు కేంద్ర బిందువు యువత అన్ని విద్యార్థులు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టి ఉన్నత స్థాయిలో నిలిచి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలన్నారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి మార్గంలో నడిచి తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అన్నారు. యువకులు గంజాయి, మద్యం,జూదం వంటి చెడు వ్యసనాలకు,ఇతర చెడు మార్గాల వైపు మరల కుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఉద్యోగాలు సంపాదించి,తమ తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని, గ్రామానికి,జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఎస్సై సూచించారు. గ్రామంలో ఒక్కరికి ఉద్యోగం వస్తే గ్రామంలో పది మంది తన వెంట వస్తారని అన్నారు. అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని సంఘవిద్రోహ శక్తులు వీరిని ప్రలోభాలకు గురిచేసి వీరిని చెడు మార్గం వైపు నడిచేలా ప్రోత్సహిస్తారు. వారి ప్రలోభాలకు లొంగకుండా మంచిని ఎంచుకుని సమాజ శ్రేయస్సుకు యువత పాటు పడాలని ఎస్సై సూచించారు.

# ఘనంగా ఎమ్మెల్యేలు వేముల,రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు




**చిట్యాల జూన్ 01 (ప్రజాజ్యోతి)** చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పాల్గొని కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇరువురు ఎమ్మెల్యేల జన్మదిన వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందని ఇద్దరు ఎమ్మెల్యేలు తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేశారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఈ ప్రభుత్వంలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి మంత్రివర్గ విస్తరణలో అవకాశం ఇవ్వాలని కోరారు. అలాగే నకిరేకల్ ఎమ్మెల్యే కి ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ లు పందిరి శ్రీనివాస్, కాటం వెంకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బోడ స్వామి, మాజీ జెడ్పీటిసి శేపూరి యాదయ్య,మాజీ కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ,బాల నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ ఇమ్మడి వెంకన్న,కనకదుర్గ గుడి డైరెక్టర్ గంజి వెంకటేశం,మాజీ సర్పంచులు జనగాం రవీందర్ గౌడ్, దేశ బోయిన మల్లమ్మ, అంతటి వెంకటేశం,నాయకులు వనం వెంకటేశ్వర్లు, ఎద్దుల పూరి కృష్ణ,అంతటి నరసింహ గౌడ్,సాగర్ల గోవర్ధన్,ఎస్కే ఇబ్రహీం,పందిరి రమేష్, బొబ్బలి రామ్ రెడ్డి,ఏర్పుల పరమేష్,పోకల యేసు,బోడ శ్రీను,గోలి గణేష్,మల్లెబోయిన మల్లేష్,సిలివేరు శేఖర్,కుక్కల మోహన్,నూతి సైదులు,రెముడాల మధు,రాజు యాదవ్, ఇమ్రాన్,దేశపాక రాజేష్,సల్ల రాజు,కళ్లెం నరసింహ,సంతు సింగ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి: తహశీల్దార్ సరిత



**నడిగూడెం ,జూన్ 1, ప్రజా జ్యోతి:** మండలంలో జూన్ 3 నుండి 17 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ సరిత తెలిపారు. ఆదివారం పాత్రికేయులతో మాట్లాడుతూ జూన్ 3న తెల్లబెల్లి, 4న రామాపురం, 5న చాకిరాల, 6న సిరిపురం, 9న నడిగూడెం, 10న రత్నవరం, 11న ఏక్లాస్ ఖాన్ పేట, 12న బృందావనపురం,13న వల్లాపురం,16న కాగితా రామచంద్రపురం,17న కరివిరాలలో భూ భారతి చట్టంలో భాగం గా మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నందున రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా టీజీపీసీసీ ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు.



**పెన్ పహాడ్ మండలం జూన్ 01(ప్రజా జ్యోతి):** తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేటలో నిర్వహించిన వేడుకకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాజేష్ ముదిరెడ్డి పటేల్ రమేష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముదిరెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ యువనాయకులు యడవెల్లి అఖిల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాట ఉపేందర్,చింతిరెడ్డి మధుసుదన్ రెడ్డి, కన్నెబోయిన వెంకన్న యాదవ్,ఇంటికాల రాజేష్, లోడంగి విజయ్ యాదవ్, నవీన్ నాయక్, లోడంగి వినయ్ యాదవ్, చిత్రం సురేందర్, అనిల్ నాయక్, చిత్రం అఖిల్,గంగారపు నాగరాజు, పల్లె నాగరాజు,నాగార్జున శ్రవణ్,కారింగుల లింగస్వామి గౌడ్,నితిన్ నాయక్, శివ నాయక్, దేశగాని శంకర్ గౌడ్, చిత్రం పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నాగారం జూన్ 01ప్రజా జ్యోతి.** మునుగోడు నియోజక వర్గ శాసన సభ్యులు కోవటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా నాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఆయన నివాసం లో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన చిత్రపటాన్ని బహూకరించారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిక్కి శ్రీను కొంపెల్లి శ్రీనివాస్ మల్లెపాక ప్రవీణ్ నిమ్మల సోమలింగం అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సబ్సిడీ పై జీలుగు విత్తనాలు పంపిణీ.

**మునగాల జూన్ 01 (ప్రజా జ్యోతి) :-** నేటి నుండి సబ్సిడీ పై జీలుగు విత్తనాలు ఇవ్వడం జరుగుతుందని మునగాల మండల వ్యవసాయ అధికారి బుంగరాజు తెలిపారు మండల వ్యవసాయ కార్యాలయం లో ఉదయం 9 గంటల నుండి 50 శాతం సబ్సిడీ పోను 30 కేజీల బ్యాగును రైతుకు 2137.50 రూపాయలకు అందిస్తామని కావలసిన రైతులు దరఖాస్తు ఫారం పాస్బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు తీసుకుని రావాలని రైతులను కోరారు.

# విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి



**నాంపల్లి,జూన్, 01 (ప్రజా జ్యోతి):**మండలంలోని నేరళ్లపల్లి గ్రామానికి చెందిన ఏడుపుల పెద్ద సైదయ్య ఎప్పటిలాగే తన పశువులను మేపడానికి పొలం వెళ్ళాడు. ఆదివారం సాయంత్రం సమయంలో ఎద్దు మేత మేస్తూ దురదృష్టవశాత్తు సాటర్ సర్వీస్ కరెంట్ వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. రైతు తెలిపిన వివరాల ప్రకారం.. వ్యవసాయం కోసం మూడు నెలల క్రిందట 60,000 రూపాయలతో ఎద్దును కొన్నట్లు తెలిపారు. కరెంట్ షాక్ తో మృతి చెందడంతో రైతు కన్నీరు మున్నీరుగా విలపించాడు. ప్రభుత్వం స్పందించి ఆ రైతును ఆర్థికంగా ఆదుకోవాలని స్థానిక మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గఫర్ కోరారు.

## చిట్యాలలో వీరేశం చిత్రపటానికి పూలాభిషేకం



**చిట్యాల జూన్ 1(ప్రజా జ్యోతి)** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదినోత్సవం పురస్కరించుకొని చిట్యాల లో ఆయన అభిమానులు నిలువెత్తు ఫ్లెక్సీని కూడలిలో ఏర్పాటు చేసి పూలాభిషేకం చేశారు.మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ ఆధ్వర్యంలో వీరేశం అభిమానులు పూలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గం శాసనసభ్యులు వీరేశం ఆధ్వర్యంలో అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మల్లెబోయిన మల్లేష్,దేశపాక రాజేష్,ఏర్పుల పరమేష్,సల్ల రాజు,కోనేటి కృష్ణ, ఎండి నిస్సార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన వేడుకలు

## భారీగా హాజరైన మండల నాయకులు కార్యకర్తలు.



**రామన్నపేట జూన్ 1 ప్రజా జ్యోతి.** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుట్టినరోజు సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్థానిక సుభాష్ సెంటర్ వద్ద ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని 24 గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన మహా రక్తదాన శిబిరంలో పాల్గొని పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పోటీపడి రక్తదానం చేశారు. అనంతరం మండల నాయకులు అభిమానులు ఎమ్మెల్యేవేముల వీరేశం ఆయురారోగ్యాలతో ఉండి నకిరేకల్ నియోజకవర్గాన్ని రామన్నపేట మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పున్న రమేష్, బత్తుల కృష్ణ, గుత్తా నర్సిరెడ్డి, పూస బాల నరసయ్య, గంపల రామచంద్రా రెడ్డి, గోదాసు పృధ్వీరాజ్, ఎండి రెహాన్, వనం చంద్రశేఖర్, బొక్క పురుషోత్తం రెడ్డి, కూనూరు సాయికుమార్, బొడ్డు సురేందర్ రావు, జెల్లా వెంకటేశం, దిండిగల సత్తయ్య, గేగ్గనపల్లి నరేందర్ రెడ్డి, పెద్దగోని వెంకటేశం, ఎర్ర శేఖర్, పల్లపు రాములు, శంభాల వెంకటేశం,ఎండి అక్రమ్, నోముల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లి కుమారి ఆశయ సాధనకు కంకణ బద్ధులు కావాలి

**-అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్**

**-ములకలపల్లి కుమారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించిన జూలకంటి రంగారెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డి**



**మునగాల జూన్ 01 (ప్రజా జ్యోతి ):-**ములకలపల్లి కుమారి ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కంకణ బద్దులు కావాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ అన్నారు. ఆదివారం మునగాల మండలం కొక్కిరేణి గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు సతీమణి ములకలపల్లి కుమారి సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్య అతిథిగా హాజరైన బి. వెంకట్ మాట్లాడుతూ ములకలపల్లి కుమారి మరణం ప్రభుత్వ హత్య అని అన్నారు. ప్రభుత్వాలు ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టడం మూలంగా ఆ సంపదను దోచుకునేందుకు పెట్టుబడిదారులు చేస్తున్న వినాశనం లో భాగంగానే ప్రకృతి విధ్వంసం జరుగుతుందని దాని మూలంగా ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. దీని మూలంగానే ములకలపల్లి కుమారి మృతి చెందారని అన్నారు. ములకలపల్లి రాములు ను సిపిఎం పార్టీ నాయకుడిగా ఎదగడంలో కుమారి సహకారం ఎంతో ఉందన్నారు. సిపిఎం నాయకుడిగా, ప్రజా ప్రతినిధిగా తన భర్త ములకలపల్లిరాములు ఎన్నికై ప్రజా సేవలో ఉన్నప్పుడు ఆమె ఎంతో ఓర్పుగా ఉంటూ అన్ని విధాలుగా ఆయనకు చేదోడు వాదోడుగా ఉంటూ సహాయ, సహకారాలు అందించారని అన్నారు. ఇంటికి వచ్చే నాయకులకు, కార్యకర్తలను ఆప్యాయతగా పిలుస్తూ వారికి భోజనాలు పెట్టే వారన్నారు. భర్త పార్టీ పనిలో ఉండగా ఆమె కుటుంబ బాధ్యతలు చూస్తూ పిల్లలను పెంచిపోషించిందని అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ మునగాల మండలంలో శత్రువుల భారీ నుండి పార్టీని, కార్యకర్తలను కాపాడటంలో ములకలపల్లి రాములు ఎంతో కృషి చేశారని అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో జరిగే అనేక ప్రజా పోరాటాలలో పాల్గొన్నారని గుర్తు చేశారు. ములకలపల్లి రాములు కు చేదోడు వాదోడుగా ఉండటమే కాకుండా పార్టీ, ప్రజా సంఘాల కార్యక్రమాల్లో కుమారిపాల్గొనేదని అన్నారు. పార్టీ, ప్రజా సంఘాల మహాసభలు జరిగిన సందర్భంగా వాలంటీర్ గా అనేక సేవలు అందించడంలో కుమారి ముందువరుసలో ఉండేది అన్నారు. మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ పార్టీ బాధ్యతలో ఉన్న నాయకులకు కుటుంబ బాధ్యతలు చూసే మహిళలు మరణించడంచాలా బాధాకరమైన అన్నారు. ములకలపల్లి రాములు కు సమాజం అండగా నిలవాలని కోరారు. ఉద్యమంలో గత 30 ఏళ్లుగా రాములు ప్రజా ఉద్యమాలలో పనిచేస్తున్నారని అన్నారు. తాను ఆప్యాయతతో పలకరించి కలగొలుపుగా ఉండేది అన్నారు. రాములుకు అండదండలుగా ఉండే కుమారి మరణించడం చాలా బాధాకరమని అన్నారు. అనంతరం ములకలపల్లి కుమారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళిఅర్పించారు. అంతకుముందు ములకలపల్లి కుమారి స్మృతి యార్థం సిపిఎం కొక్కిరేణి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పాటల సిడిని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆవిష్కరించారు. సిపిఎం గ్రామ కార్యదర్శి నందిగామ సైదులు అధ్యక్షతన జరిగిన ఈ సంస్మరణ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట రాములు,డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు,మట్టిపల్లి సైదులు,కోట గోపి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బొప్పన పద్మ, జగన్, బొజ్జ చిన్న వెంకులు, సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, సిపిఎం సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవారం వెంకటరెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, మిట్టగనుపుల ముత్యాలు, షేక్ సైదా, బచ్చల కూర స్వరాజ్యం, జూలకంటి విజయలక్ష్మి, సిపిఐ జిల్లా నాయకులు దొడ్డ వెంకటయ్య, న్యూ డెమోక్రసీ నాయకులు ఒక్కంతుల ప్రభాకర్, ఎం సి పి ఐ (యు) రాష్ట్ర నాయకులు వసు కుల ముట్టయ్య, నాయకులు చందా చంద్రయ్య,జంపాల స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిని కాపాడుకుందాం

**-మన ఊరి పిల్లలను మన ఊరి ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం**

**-టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి పిలుపు**

**-విద్యార్థుల నమోదు ప్రచార జాతా ప్రారంభం**



**నలగొండ జూన్ 1 (ప్రజా జ్యోతి)**తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి పిలుపునిచ్చారు. ఆదివారం ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతాను టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి నల్లగొండ కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్లో జెండా ఊపి ప్రారంభించారు. అక్కడ హాజరైన వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 2 పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియజేశారు. తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని,చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని, మన ఊరు - మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌళిక వసతుల కల్పన మెరుగైందని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతో పాటు ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుందని, పిల్లల మానసిక ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని, మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుందని తెలియజేశారు. పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుంది. తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గుతుంది. ఈ ప్రచార జాతాలో ఎస్ ఓ కత్తుల రవీందర్, రాష్ట్ర కార్యదర్శి ఎం .రాజశేఖర్ రెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బక్కా శ్రీనివాస్ చారి, పెరుమాళ్ళ వెంకటేశం, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, జి అరుణ, సరళ, వి .జగదీష్ బాబు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బద్రీనాథ్, మంగ్ల నాయక్, జిల్లా కార్యదర్శిలు గేరా నరసింహ, నల్లపరాజు వెంకన్న, పగిళ్ల సైదులు, కొమర సైదులు, ఎం . మురలయ్య,కె .మధుసూదన్ఎర్ర నాగుల సైదులు, జానకి, సంధ్యారాణి, రవి, లక్ష్మీనారాయణ, రమణ, కృష్ణ, సయ్యదుద్దీన్, రాములు రాజశేఖర్ రెడ్డి, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే వేముల పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం.

### - యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం

**రామన్నపేట జూన్ 1 ప్రజా జ్యోతి.** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుట్టినరోజు సందర్భంగా ఆదివారం నాడు రామన్నపేట పట్టణ కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా రక్తదాన శిబిరంలో యువత, కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేశారు. మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి యువత, నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజిరెడ్డి రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పున్న రమేష్, బత్తుల కృష్ణ, గుత్తా నర్సిరెడ్డి, పూస బాల నరసయ్య, గంపల రామచంద్రా రెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, ఎండి రెహాన్, వనం చంద్రశేఖర్, బొక్క పురుషోత్తం రెడ్డి, కూనూరు



సాయికుమార్, బొడ్డు సురేందర్ రావు, జెల్లా వెంకటేశం, దిండిగల సత్తయ్య, గేగ్గనపల్లి నరేందర్ రెడ్డి, పెద్దగోని వెంకటేశం, ఎర్ర శేఖర్, పల్లపు రాములు, శంభాల వెంకటేశం, ఎండి అక్రమ్, నోముల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో రెవెన్యూ సదస్సులు..

**చిట్యాల జూన్ 01(ప్రజా జ్యోతి):** చిట్యాల మండలంలోని గ్రామాలలో ఈ నెల 3వ తేది నుండి 12వ తేది వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు చిట్యాల తహసీల్దార్ జి. క్రిష్ణనాయక్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 3వ తేదిన పెద్దకాపర్తి, వట్టిమర్తి, 04వ తేదిన ఏపూరు, వనిపాకల, 05వ తేదిన పేరేపల్లి, ఉరుమడ్ల, 06వ తేదిన చిన్నకాపర్తి, “తాళ్ళవెల్లెంల, 09వ తేదిన గుండ్రాంపల్లి, ఎలికట్టె, 10వ తేదిన సుంకెనపల్లి, నేరడ, 11వ తేదిన పిట్టంపల్లి, శివనేనిగూడెం. 12వ తేదిన వెలిమినేడు, చిట్యాల మున్సిపాలిటీలో రెవెన్యూ సదస్సులు నిర్వహించబడుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ రెవెన్యూ సదస్సులలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ బారతి చట్టం పై అవగాహన కల్పిస్తామని ఆయన తెలిపారు.



# ఉద్యమకారులకు ఇచ్చిన హామీ పై సీఎం ప్రకటన చెయ్యాలి: సంజయ్ దాస్ గౌడ్



**చిట్యాల జూన్ 01(ప్రజా జ్యోతి):** హైదరాబాదులో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఎన్నికల హామీల భాగంలో ఇచ్చిన వాగ్దానాలను ఎప్పటి వరకు అమలు చేస్తారో స్పష్టమైన ప్రకటన ను చేయాలని రాష్ట్ర తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్ చేశారు. చిట్యాలలో ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా అది కార్యరూపం రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలలో తెలంగాణ అమరవీర కుటుంబాలకు, ఉద్యమకారులకు ప్రత్యేక కోటా ఏర్పాటు చేయాలని సందర్భంగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కుటుంబాలకు, తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి కేసులు నమోదయి జైలు జీవితం గడిపిన ఉద్యమకారులకు ప్రత్యేక రాష్ట్ర సాధకులుగా, పోరాట యోధులుగా గుర్తించి పదివేల రూపాయల పెన్షన్ ఇచ్చేటట్టు ఆవిర్భావ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేయాలని తెలంగాణ ఉద్యమకారులు తరపున ఆయన డిమాండ్ చేశారు.

# పశువుల కొట్టానికి నిప్పు పెట్టిన గుర్తు తెలియని దుండగులు





**చండూర్ జూన్ 1 ( ప్రజా జ్యోతి):** నల్గొండ జిల్లా చండూరు మండలం కస్తాల గ్రామంలోని కట్ట బిక్షం/రాములు అనే వ్యవసాయ రైతు పశువుల కొట్టానికి నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు, బూడిద పాలు అయిన వారి ధాన్యం, ఈ కొట్టంలో 15 క్వింటాల వరి ధాన్యం, 250 సీట్ల నల్ల పైపు, ఇంచున్నారా 250 ఫీట్ల కేబుల్ వైరు, డ్రమ్ములు, రెండు స్టార్టర్ పెట్టే, మూడు బెండులు సర్వీస్ వైరు, నీల మందులు, మొత్తం లక్ష రూపాయల ఆస్తి నష్టం వాటిల్లిందని ఆయన అన్నారు.

# పందిరి పద్మ పదవీ విరమణకు ఘనసన్మానం





**పెన్ పహాడ్ మండలం జూన్ 01(ప్రజా జ్యోతి):** వైద్య ఆరోగ్య శాఖలో గత 28 సంవత్సరాలుగా విశేష సేవలు అందించి గత 14 సంవత్సరాలు గా ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం చీదెళ్ళ నందు మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) గా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి ఉద్యోగ విరమణ చేసిన శ్రీమతి పందిరి.రేణుక కు ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెన్ పహాడ్ నందు మండల హెల్త్ అసిస్టెంట్ లు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్ ఆర్ యంఓ డాక్టర్. వినయానంద్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అనంతగిరి పి హెచ్ఎన్ అనంత లక్ష్మి రిటైర్డ్ సి హెచ్ఓ హావేలా హాస్పిటల్ సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తుంగతుర్తి, జూన్ 1,(ప్రజా జ్యోతి):** భువనగిరి మాజీ ఎంపీ, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కటకం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కేక్ కట్ చేసి మిఠాయి పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎమ్మెల్యే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామాలయం చైర్మన్ ఎనగందుల సంజీవ, కాంగ్రెస్ నాయకులు కటకం సూరయ్య, బత్తుల జలంధర్, వీరబోయిన రాములు, అంబటి రాములు, మైనార్టీ సెల్ నాయకులు ఎండి. అబ్దుల్ షేక్ కరీం, మల్లెపాక సుమన్, మరికంటి అశోక్, బొంకూరి నాగయ్య, మంగళపల్లి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు



**చండూర్ జూన్ 1 ( ప్రజా జ్యోతి):** చండూరు మండలం అధ్యక్షులు కోరిమి ఓంకారం మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా మన ము నుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ చండూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు అనం త చంద్రశేఖర్ గౌడ్ రక్తదానం చేయడం జరిగింది. చండూరు మున్సిపాలిటీ యువక ులకు ఆదర్శంగా మొదట అద్భుతనం చేసి ప్రోత్సాహం కల్పించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకట్ రెడ్డి, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ధోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శుజావుద్దీన్, పల్లె వెం కన్న, ట్రస్మ అధ్యక్షులు కోడి శ్రీనివాసులు మాజీ సర్పంచ్ కావలి ఆంజనేయులు, కోడి గిరిబాబు , కల్మికొండ జనార్ధన్, నల్లగంటి మల్లేశం, అబ్బనబోయిన లింగయ్య, బూ తరాజు ఆంజనేయులు, మేకల వెంకన్న, రాములు, లక్ష్మణ్, ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ం జు, గండు వెంకట్ గౌడ్ , రామ్మూర్తి, బొమ్మర యాదయ్య, కల్లెట్ల మారయ్య, ఎలక్షన్, జాన్ రెడ్డి, బీమనపల్లి శేఖర్, పున్నా ధర్మేందర్, కట్ట బిక్షం, విష్ణువర్ధన్ రెడ్డి, మహిళా నాయ కులు పందిరి రాధ, కారింగు పల్లవి తదితరులు పాల్గొన్నారు.